


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 111 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 22, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# కాంగ్రెస్ పార్టీలో..
# కలకలం !

- సీనియర్లకు లేని ప్రాధాన్యత
- ఎవరి ఇష్టా రాజ్యం వాళ్ళదే
- నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుంది
- ప్రజాసేవ పూర్తిగా కుంటుపడుతుంది
- సోషల్ మీడియాలో కాంగ్రెస్ నేతలపై తిరుగుబాటు జరుగుతుంది
- చేసింది చాలా తక్కువ ప్రచారాలు మాత్రం మారు మోగుతున్నాయి
- ఐఎన్పిఆర్ యాడ్స్ అన్ని ఆంధ్ర పత్రికలకే ఇస్తున్నారు
- పార్టీ మారినోళ్లదే పలుకుబడి పైసలు ఉన్నోనికే మర్యాద
- ఎవ్వడు ఎవ్వని తొక్కలన్నా కాలం తొక్కిన రోజు జడ పత్తా లేకుండా పోతారు
- నాయకుల పిల్లల వ్యాపారాలు సల్లగుండ ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు
- కాంగ్రెస్ మంత్రులు, నాయకులు ప్రజలపై ఆక్రోషం వెల్లగకుతున్నారు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజాసేవకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేయడం లేదని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలు కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని పార్టీ ముఖ్య నేతలు అనేక సందర్భాల్లో తెలుపుతుండగా పేదలకు చెందాల్సిన సంక్షేమాలని నత్తనడకన సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీపై ప్రజలంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని గుర్తు చేశారు. పేద ప్రజలను బాధ్యతాయుతంగా పాలిస్తూ ప్రజా సంక్షేమలు అభివృద్ధి పరచాల్సిన సమయంలో మంత్రుల మధ్య సఖ్యత లోపం నాయకుల మధ్య వర్గపోరు శాసనసభ్యుల మధ్య ఆధిపత్యం పోరు తెలంగాణ రాష్ట్ర పరిపాలన అధోగతిపాలుగా నడుస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. 28 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాభివృద్ధి అనేది మెరుగుబడడం లేదని ప్రజలు తీవ్ర మనస్థాపనలో ఉంటున్నారని ప్రజలంతా గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని నిలదీస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా విమర్శిస్తుండగా నాయకులు శాసనసభ్యులు మంత్రులు ముఖ్యనేతలంతా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నామంటూ సోషల్ మీడియా మొదలుకొని డిజిటల్ మీడియా మొదలుకొని ప్రధాన మీడియా పత్రికలలో జోరుగా ప్రచారాలు కొనసాగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మోసగిస్తూ తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో ప్రభుత్వ పెద్దలు వెనకాడడం లేదంటే పదవులపై ఉన్న శ్రద్ధ పదవులను కాపాడుకోవాలనే ఆసక్తిపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవ పైన కనిపించడం లేదని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు జరుగుతుందని కనీసం దాన్నైనా గమనించి నాయకులు ప్రజల పక్షాన నిలబడలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సేవ చేయలేని నాయకులంతా రాజకీయ పదవులకు అనర్హులని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక పోరును చూస్తుంటే స్పష్టంగా తేలిపోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా పార్టీలు మారినోళ్ళకే పలుకుబడి లభిస్తుందని పైసలు ఉన్నోడికి మర్యాదలు దక్కుతున్నాయని ప్రజలను పట్టించుకోని ప్రజల కొరకు పాటుపడదాం అనే స్వభావం రాజకీయ నాయకుల్లో

- మిగతా 2లో..




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## కరీంనగర్‌లో
## తీవ్ర విషాదం..

### భార్య మరణం తట్టుకోలేక..

- అత్తగారింట్లో ఉరేసుకున్న ఎస్సై
- దంపతుల వివాహం మరియు కుటుంబ వివరాలు
- భార్య దివ్య ఆత్మహత్య ఘటన
- అంత్యక్రియల సమయంలో గ్రామస్తుల ఆగ్రహం
- ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య
- పిల్లల దుస్థితి మరియు గ్రామంలో విషాదం



2

## సౌదీపై ఇరాన్ క్షిపణి దాడుల్లో తెలంగాణ వ్యక్తి దుర్మరణం



2

## సౌదీపై ఇరాన్ క్షిపణి దాడుల్లో తెలంగాణ వ్యక్తి దుర్మరణం

7

## సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి: సజ్జనార్



2



## జీవన్ రెడ్డి నివాసంలో..
## ‘బ్రేక్ ఫాస్ట్’ రాజకీయం

- మంత్రుల బుజ్జగింపులు ఫలించేనా?
- మంత్రుల బృందం జీవన్ రెడ్డి ఇంటికి దూసుకుప్రవేశం
- బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో గంటన్నర చర్చలు
- “కాంగ్రెస్ రాజీవ్ ఆశయాలకు దూరమైంది” : జీవన్ రెడ్డి ఆవేదన
- మంత్రుల బుజ్జగింపులు ఫలించలేదు.. పార్టీ వీడే నిర్ణయం ఖరారు?
- ఉగాది తర్వాత భవిష్యత్ ప్రకటన
- తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి: సజ్జనార్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత అపరిచితులతో ఏర్పడుతున్నపరిచయాలు యువతులను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు. "ఇటీవల కాలంలో ఈ తరహా విషాదకర ఘటనలు నా దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. ఆ కథనాలు చూశాక ఎంతో బాధనిపిస్తోంది. సైబర్ నేరగాళ్లు అందమైన యువకులు లేదా సినీ నటుల ఫోటోలను డీపీలుగా పెట్టుకుని నకిలీ ఖాతాలతో అమ్మాయిలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారు. ఆ మాయమాటలకు ఆకర్షితులై కొందరు ఆడపిల్లలు వారిని గుడ్డిగా నమ్మి తమ వ్యక్తిగత ఫోటోలను, వీడియోలను పంచుకుంటున్నారు" అని తెలిపారు. ఆ ఫోటోలను వారితో పంచుకోగానే ఆ అపరిచితులు రాక్షసులుగా మారిపోయి వాటిని అడ్డంపెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. వాటిని మార్ఫింగ్ చేసి డబ్బులు కావాలని, భౌతికంగా కలవాలని వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పరువు పోతుందన్న భయంతో, ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేక కొందరు అమ్మాయిలు అడిగినంత డబ్బులు ముట్టజెబుతూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఈ వేధింపులు తాళలేక కొందరు తమ ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు విజ్ఞప్తి ఒక్కటేనని, మీకు ఆన్‌లైన్‌లో ఇలాంటి సమస్య లేదా అన్యాయం ఎదురైతే అస్సలు భయపడవద్దని, ఆ సైబర్ నేరగాళ్ల బ్లాక్ మెయిలింగ్‌కు లొంగవద్దని, ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వెంటనే ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు లేదా స్నేహితులకు చెప్పాలని అన్నారు. ఏమాత్రం సంకోచించకుండా డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కాస్త సమయం గడుపుతూ, వారు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేదానిపై గమనిస్తూ ఉండాలని సూచించారు. ఫేక్ ప్రొఫైల్స్, ఫేక్ నెంబర్లు, వీపీఎన్‌లు వాడితే పోలీసులకు పట్టుబడబోమని సైబర్ నేరగాళ్లు భ్రమల్లో ఉండవద్దని, మీరు ఎక్కడున్నా సరే పట్టుకొచ్చి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉంటూ, అన్యాయం జరిగితే ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## మరోసారి వివాదంలో గరికపాటి.. నెటిజన్ల ఫైర్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తన వాగ్ధాటితో కోట్లాది మందిని అలరించే ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు, మరోసారి తన మాటలతో వివాదంలో చిక్కుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన విమర్శించిన తీరు అమానవీయంగా ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పసిపిల్లలను "శోభనపు పెళ్ళికొడుకుల"తో పోల్చడం అగ్నికి ఆజ్యం పోసింది. తాజా వివాదం వివరాల్లోకి వెళితే... పిల్లలకు పుస్తకాలు, బట్టలు, భోజనం అన్నీ ఉచితంగా ఇస్తుంటే వారికి చదువుపై శ్రద్ధ ఉండదని, అన్నీ వారే సమకూర్చుకుంటేనే బాధ్యత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడం మానేసి, ప్రభుత్వం ఇచ్చే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడానికే సమయం సరిపోతోందని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో పాఠశాలలకు వచ్చే విద్యార్థులను ఆయన శోభనపు పెళ్లికొడుకులతో పోల్చారు. ఈ వ్యాఖ్యలు దుమారం రేపాయి. సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు గరికపాటిపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. "కనీసం ఒక పూట తిండి దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద చిన్నారులు లక్షల మంది ఉన్నారు. వారి ఆకలిని కించపరచడం తగునా?" అని పలువురు ప్రశ్నిస్తున్నారు. డ్రాపౌట్స్ (చదువు మానేసేవారు) తగ్గించడానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రపంచవ్యాప్తంగా అంగీకరించబడిన విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అపహాస్యం చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని మండిపడుతున్నారు. ఒక పండితుడి హోదాలో ఉండి, చిన్నారుల పట్ల అంతటి అసభ్యకరమైన పోలికను వాడటం సంస్కారం అనిపించుకోదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## జీవన్ రెడ్డి నివాసంలో 'బ్రేక్ ఫాస్ట్' రాజకీయం

**మంత్రుల బుజ్జగింపులు ఫలించేనా?**
**మంత్రుల బృందం జీవన్ రెడ్డి ఇంటికి దూసుకుప్రవేశం**
**బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో గంటన్నర చర్చలు**
**"కాంగ్రెస్ రాజీవ్ ఆశయాలకు దూరమైంది" : జీవన్ రెడ్డి ఆవేదన**
**మంత్రుల బుజ్జగింపులు ఫలించలేదు**
**పార్టీ వీడే నిర్ణయం ఖరారు?**
**ఉగాది తర్వాత భవిష్యత్ ప్రకటన**
**తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్రను పోషించిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని దారికి తెచ్చుకునేందుకు అధికార పార్టీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. పార్టీ ఫిరాయింపులు, వలస నేతల ప్రాధాన్యతపై రగిలిపోతున్న జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రుల బృందం రంగంలోకి దిగింది. ఈ ఉదయం ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపును కూడా తిరస్కరించిన జీవన్ రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయన ఇంటికి వెళ్లారు. మీడియాను లోపలికి అనుమతించకుండా, అల్పాహారం చేస్తూ సుమారు గంటన్నర పాటు జీవన్ రెడ్డితో వీరు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. "నేటి కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా లేదు" అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మంత్రుల ముందే తన ఆవేదనను వెళ్లగక్కినట్లు సమాచారం. సొంత పార్టీ నేతలకు అన్యాయం చేస్తూ, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పెద్దపీట వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రులు ఎంత బతిమాలినా జీవన్ రెడ్డి మెత్తబడినట్లు కనిపించడం లేదని సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీని వీడాలని ఆయన ఇప్పటికే తన నిర్ణయాన్ని తీసేసుకున్నారని తెలుస్తోంది. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన పదవులకు కూడా జీవన్ రెడ్డి రాజీనామా చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉగాది తర్వాత తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పిన ఆయన, బీఆర్ఎస్ వైపు వెళ్తారా? లేక స్వతంత్రంగా ఉంటారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

# కాంగ్రెస్ పార్టీతో కలకలం

మొదటి పేజీ తరువాయి

చాలావరకు తగ్గిపోతుందని గుర్తు చేశారు.వ్యాపారాల మీద ఉన్న శ్రద్ధ రాజకీయ పదవులపై ఉన్న శ్రద్ధ ప్రజా సేవలో మాత్రం కనబడటం లేదన్నది తెలంగాణ ప్రజలంతా ఐక్య స్వరంతో మొత్తుకుంటున్నారన్నారు.ప్రజా ప్రతినిధుల పిల్లలు శాసనసభ్యుల పిల్లలు నాయకుల పిల్లలు సల్లగుండ రాష్ట్రవ్యాప్తంగా వ్యాపారాల పేర్ల మీద ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారని కొన్ని నియోజకవర్గాల్లో నైతే ప్రజల రక్తం తాగుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.కేవలం సామాన్య ప్రజలను అణిచివేయడానికి పోలీసు అధికారుల సహాయాన్ని నాయకులు వాడుకుంటున్నారని నాయకులే కాకుండా నాయకుల పిల్లలు కూడా ఇప్పుడే ప్రజలను అణచివేసే మార్గాలలో ఎదుగుతున్నారని దీని బట్టి చూస్తే రాజకీయ నాయకులు కుటుంబ సభ్యులకు ఎలాంటి క్రమశిక్షణ నేర్పిస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.అధికార పదవుల్లో పెరిగిపోతున్న అభివృద్ధి ప్రజాసేవలో నిజాయితీ చూపని నాయకులు అధోగాది పాలయ్యే స్థితి తప్పకుండా ఏర్పడుతుందన్నారు. తెలంగాణలో పెరిగిపోతున్న సమైక్యవాదాన్ని చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆంధ్ర పెట్టుబడిదారుల పెత్తనం ఆంధ్ర నాయకుల పెత్తనం ఆంధ్ర వ్యాపారస్తుల పెత్తనం ఆంధ్ర మీడియా పెత్తనం ఆంధ్ర రాజకీయ పురోగతి పెత్తనం చాలా స్పష్టంగా కనిపిస్తుందని అందులో భాగంగానే తెలంగాణ తెచ్చుకున్న ప్రజలపై తీవ్రమైన అక్కసు వెళ్ళగకుతూ ఆంధ్ర నాయకులే తెలంగాణను పరిపాలిస్తున్నట్లుగా సామాన్య ప్రజలపై తీవ్రమైన దాడులను ప్రేరేపిస్తున్నారని గుర్తు చేశారు.దీన్నిబట్టి చూస్తే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలు హరిగోశపడుతున్నారని తెలుపుతూ రాష్ట్ర మంత్రులు కాంగ్రెస్ పార్టీలో సొంత నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని దానివల్ల పేద ప్రజల అభివృద్ధిపై పెనుబారం పడుతుందన్నారు. కాంగ్రెస్లో ఒకే ఒక మొనగాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాత్రనక పగలనక మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుసరించిన ప్రజాసేవను అతని నుండి నేర్చుకున్న క్రమశిక్షణను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజల మధ్యలో జీవిస్తూ ప్రజల మధ్యలో సేవ చేస్తూ సొంత నిధులతో మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తనేంటో నిరూపించుకుంటున్నారని అతని చూసి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నాయకుడు సిగ్గుతో తలవంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.వ్యాపారాలపై మోజు పైస సంపాదనపై మోజు తగ్గించుకొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి సేవలు చేయగలిగితే తెలంగాణ ప్రజలు ఇంతలా ఎందుకు వేదనపడే వాళ్ళున్నారు.నిరుద్యోగం పెరిగిపోతుందని రైతులు గోసపడుతున్నారని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతుంటే వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కొన్ని ప్రాంతాల్లో నైతే రాజకీయ నాయకులు మొద్దునిద్రలలో ఉన్నట్లుగా కనిపిస్తుందన్నారు.ప్రజలను ఆదరించాలనే మనస్తత్వం చచ్చుబడిపోతుందని తెలంగాణలో మతకొల్లోల పేరు మీద అణిచివేత దాడులు పెరిగిపోతూనే ఉన్నాయని ఇదంతా కేవలం రాజకీయ అధికార పదవుల ఆకాంక్షేనని గుర్తు చేశారు.ప్రజాసేవ పేరుమీద ప్రతినాయకుడు అక్రమ సంపాదన సంపాదించుకుంటున్నారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో దుబారా ఖర్చులతో మారిమోగిపోతున్న ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో చేస్తున్న ఖర్చులంతా తెలంగాణ సంపదను ఉత్త పుణ్యానికి ఖర్చులకు వాడుతున్నట్లుగా ఉందన్నారు. ప్రజల అణిచివేత ప్రజా వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు కనిపించడం లేదా అంటూ గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మోజులో పడి పార్టీని నామరూపం లేకుండా చేసుకుంటారా అంటూ హెచ్చరించారు. ప్రజాభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతో సాధ్యమేనా అంటూ నిలదీశారు.గ్రూపు రాజకీయాలతో జాడ తప్పుతున్న కాంగ్రెస్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మంత్రులంతా ప్రజలపై ఆవేశం వెళ్లగకుతుండడం ప్రజలు తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో మంత్రుల బూతు పురాణం చూసి ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారని గుర్తు చేశారు.అన్ని రాష్ట్రాలపై ప్రత్యేక నజర్ వేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణను ఎందుకు ప్రక్షాళన చేస్తలేదంటూ ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను స్వయంగా ఎన్నికల ముందు రాహుల్ గాంధీతో ప్రకటింపజేసి వాటిని అమలు పరచకుండా పక్కన పెడుతూ మేనిఫెస్టోలో లేని కాంట్రాక్టు పనులను తెరమీదకి తీసుకువచ్చి తెలంగాణ అభివృద్ధి అంటున్నారని తీవ్రంగా మందలించారు.ప్రజాసేవ కోసం జరిగే అభివృద్ధిని ఎవరు అడ్డుపరడుగాని ప్రజా సొమ్మును దుబారాగా ఖర్చు చేస్తూ కాంట్రాక్టు పనుల రూపంలో తెలంగాణ సొమ్మును దోచుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైపోతుందంటూ, కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల వల్ల కూడా ప్రజల్లో పెద్ద కలకలం రేగుతుందని భావిస్తున్నారన్నారు.నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు నిజమైన కాంగ్రెస్ నాయకులకు ఇంచు మందం న్యాయం జరగడం లేదనేది వాస్తవమైనప్పటికిని పార్టీలు మారిన నాయకులంతా కాంగ్రెస్ పార్టీని జోరుగా వాడుకుంటున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న ప్రజా సమావేశాలు అధికార సమావేశాలు నాయకుల సమావేశాలు సచివాలయ అధికారిక సమావేశాలన్నీ ప్రజలకు ఎంతలా మేలు చేస్తున్నాయో సంక్షేమల అభివృద్ధిని బట్టి చూస్తుంటే ప్రజల్లో కలవరం పుడుతుంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తెలంగాణలో జరుగుతున్న విధివిధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న పరిపాలన తీరును జాతీయ కాంగ్రెస్ నాయకత్వానికి తెలియజేస్తూ చక్కపర్చకపోతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గతి లేకుండా పోవడం ఖాయమన్నారు.ఎంతో ఆశపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్న ప్రజలకు తగిన శాస్తి జరుగుతుందని బాధపడ్డారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఊహించని స్థాయిలో నాశనం చేస్తుందన్నది నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూస్తుంటే పచ్చనిజంలాగా అనిపిస్తుందని తెలంగాణ రైతాంగం తెలంగాణ సాధారణ ప్రజలు తెలంగాణ బహుజనులు తీవ్ర మనోవేదనతో కాంగ్రెస్ పార్టీపై అసహనం వ్యక్తం చేస్తూ అసంతృప్తితో ఉన్నారని గుర్తు చేశారు.ఇకనైనా కాంగ్రెస్ నాయకులు గొప్పలకు పోకుండా ప్రజలకు దగ్గర వుంటూ సేవ చేయండి అంటూ హితువు పలికారు.

## 'సిట్' చేతికి చిక్కిన డ్రగ్ సప్లయర్.. రోహిత్ రెడ్డికి 24 సార్లు డెలివరీ?

మొయినాబాద్, జై భీమ్ న్యూస్



మొయినాబాద్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగం పెంచింది. రాజేంద్రనగర్ డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలోని బృందం, ఈ డ్రగ్స్ మాఫియాలో కీలక సూత్రధారిగా భావిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అభిషేక్ సింగ్‌ను ఎట్టకేలకు అదుపులోకి తీసుకుంది. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన అభిషేక్, ప్రవృత్తిగా డ్రగ్స్ సరఫరాను ఎంచుకుని.. బడా రాజకీయ నేతలకు 'సరుకు' చేరవేస్తున్నట్లు సిట్ నిర్ధారించింది. విచారణలో బయటపడిన సంచలన విషయాల ప్రకారం... బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి, అభిషేక్ సింగ్‌కు మధ్య వారధిగా ఆయన డ్రైవర్ శరత్ వ్యవహరించినట్లు తెలుస్తోంది. రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు శరత్ నేరుగా అభిషేక్ దగ్గర నుండి డ్రగ్స్ సేకరించినట్లు పక్కా ఆధారాలు లభించాయి. గత కొంతకాలంగా సుమారు 24 సార్లు రోహిత్ రెడ్డికి అభిషేక్ డ్రగ్స్ పంపినట్లు కాల్ డేటా ద్వారా సిట్ గుర్తించింది. అభిషేక్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న అధికారులు, అందులోని వాట్సాప్ చాట్లు మరియు మెసేజ్‌లను విశ్లేషిస్తున్నారు. ఇందులో ఇంకా ఎంతమంది ప్రముఖుల పేర్లు ఉన్నాయనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. ఈ డ్రగ్స్ కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, దీని వెనుక అంతర్జాతీయ ముఠాల హస్తం కూడా ఉండవచ్చని సిట్ అనుమానిస్తోంది. అభిషేక్ సింగ్ ఈ డ్రగ్స్‌ను ఎక్కడి నుండి కొనుగోలు చేస్తున్నాడు? గోవా లేదా ముంబై నెట్‌వర్క్‌తో ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.

## కరీంనగర్‌లో తీవ్ర విషాదం..

**భార్య మరణం తట్టుకోలేక..**
**అత్తగారింట్లో ఉరేసుకున్న ఎస్సై**
**దంపతుల వివాహం మరియు కుటుంబ వివరాలు**
**భార్య దివ్య ఆత్మహత్య ఘటన**
**అంత్యక్రియల సమయంలో గ్రామస్తుల ఆగ్రహం**
**ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య**
**పిల్లల దుస్థితి మరియు గ్రామంలో విషాదం**

కరీంనగర్, జై భీమ్ న్యూస్

కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇటీవల భార్య ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) బలవన్మరణానికి పాల్పడ్డాడు. కరీంనగర్ టూటౌన్ ఎస్సైగా పనిచేస్తున్న చంద్రశేఖర్, ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని తన అత్తగారింట్లో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. సీతంపేటకు చెందిన దివ్య(30)కు, చంద్రశేఖర్‌కు 2016లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న దివ్య, ఈ నెల 18న ఇంట్లో గన్నేరు పువ్వులు, ఆకులు కలిపి మిక్సీలో వేసుకుని తాగింది. ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పడంతో కుటుంబసభ్యులు ఆమెను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. అయితే, దివ్య మరణానికి చంద్రశేఖరే కారణమని ఆరోపిస్తూ ఆమె అంత్యక్రియల సమయంలో గ్రామస్తులు ఆయనపై దాడికి ప్రయత్నించారు. ఆ సమయంలో దివ్య తండ్రే జోక్యం చేసుకుని గ్రామస్తులను నివారించడం గమనార్హం. భార్య మరణం, ఆ తర్వాత జరిగిన పరిణామాలతో తీవ్ర వేదనకు గురైన చంద్రశేఖర్, ఇవాళ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కొన్ని రోజుల వ్యవధిలోనే దంపతులిద్దరూ మరణించడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనతో ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు.

## వాహనదారులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో సొంతంగా వాహనం ఉండి, మరో కొత్త వాహనం కొనాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండో వాహనం కొనుగోలుపై ఇప్పటివరకు విధిస్తున్న 2 శాతం అదనపు జీవితకాలపు పన్నును రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధన ఈ నెల 23వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో వాహన కొనుగోలుదారులకు పెద్ద ఆర్థిక ఉపశమనం కలగనుంది. రాష్ట్ర రవాణా శాఖ ఈ నెల 23 నుంచి జాతీయ స్థాయి 'వాహన్' (వాూనాూచీ) పోర్టల్‌తో అనుసంధానం కానుండటమే ఈ మార్పునకు ప్రధాన కారణం. ఈ జాతీయ పోర్టల్ సాఫ్ట్‌వేర్‌లో ఒక వ్యక్తి పేరుపై ఎన్ని వాహనాలు ఉన్నా అదనపు పన్ను విధించే సదుపాయం లేదు. ఈ సాంకేతిక కారణం వల్లే రాష్ట్రంలో అదనపు పన్ను విధానానికి ప్రభుత్వం ముగింపు పలుకుతోంది. ప్రభుత్వ నిర్ణయంతో ఇకపై రెండో వాహనమే కాకుండా, ఆ తర్వాత కొనుగోలు చేసే మూడో, నాలుగో వాహనానికి కూడా అదనపు పన్ను వర్తించదు. అయితే, ప్రతి వాహనానికి తప్పనిసరిగా చెల్లించాల్సిన సాధారణ జీవితకాలపు పన్ను (రాఆటవ ఖఇ) మాత్రం యథావిధిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి ఏటా వేల సంఖ్యలో వాహనదారులు రెండో వాహనం కొనుగోలు చేస్తూ ఈ అదనపు భారాన్ని మోస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వారందరికీ ఊరట లభించినట్లయింది.

# ములుగు జిల్లా ఏరియా హాస్పటల్ కు ఆర్ యం వో గా వచ్చిన శ్రావణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ

**ములుగు మార్చి 21: జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రికి నిరుపేదలు, దళిత,గిరిజన, సామాన్య ప్రజానిక వాసులు మాత్రమే ఎక్కువ వస్తారు వారికి మన ఆసుపత్రిలో డాక్టర్లచే సరియైన వైద్యం ఎల్లవేళలా అందుబాటులో ఉంచుతారని కార్పోరేట్ హాస్పిటల్ ను తలదన్నే విధంగా మన ప్రభుత్వ ఆసుపత్రిని ఉంచుతారని ఆకాక్షిస్తున్నాం ఆపదని వచ్చిన ప్రతి యొక్క పేషెంట్ కు సరియైన వైద్యం అందించి ఆరోగ్యంగా, సురక్షితంగా పేషెంట్లు ఉండే విధంగా చికిత్సను పేదలకు అందిస్తూ, ఆపద అని వచ్చిన సామాన్య ప్రజానీకానికి మేమున్నామనే భరోసా కల్పిస్తారని, మన ప్రభుత్వ ఆసుపత్రి ఉంది అని గుర్తుండే విధంగా విధులు నిర్వర్తిస్తారని, మనస్ఫూర్తిగా ఆకాక్షిస్తున్నాం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా నాయకులు వి ఎహెచ్ పి యస్ రాష్ట్ర నాయకులు కడారి సాంబయ్య మాదిగ యం ఎస్ పి జిల్లా




కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ ఎమ్మార్పియస్ ములుగు మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ ఎమ్మార్పియస్ మండల నాయకులు కాకి సతీష్ మాదిగ యం యస్ పి మండల అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ యం ఎస్ పి మండల సీనియర్ నాయకులు ప్రభుత్వ మాదిగ దూడపాక రాజు మాదిగ యం యస్ పి ములుగు జిల్లా మండల అధ్యక్షులు.

# రంజాన్ సందర్భంగా అంబాల మసీద్‌ను సందర్శించిన కమలాపూర్ ఎస్ఐ రమేష్



**హన్మకొండ/కమలాపూర్, 21 మార్చి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని మసీద్‌ను కమలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కానిస్టేబుల్ ప్రమోద్ కూడా పాల్గొన్నారు. రంజాన్ నేపథ్యంలో మసీద్‌లో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించగా, గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం సోదరులు శాంతి, సామరస్యానికి ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. మసీద్ పరిసర ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మసీద్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా, రంజాన్ పర్వదినాలను ప్రజలు పరస్పర సౌహార్దంతో, శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ రమేష్ సూచించారు. వదంతులను నమ్మకుండా, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా అంబాల గ్రామంలోని మసీద్‌లో రంజాన్ సందర్భంగా భక్తి పరవశం నెలకొనగా, పోలీసుల పర్యవేక్షణలో పండుగ ప్రశాంతంగా కొనసాగుతోంది.

# రంజాన్ పండుగ సందర్భంగా కస్తూర్బా వృద్ధాశ్రమంలో పాయసం పండ్లు పంపిణీ

## నేస్తం సేవ ట్రస్ట్ చైర్మన్ అమీర్ పేదల ఆపద్బాంధవు



**మంగపేట మార్చి 21 : జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ప్రజలకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మంచి గుర్తింపు మన్నలను పొందిన నేస్తం సేవా ట్రస్ట్ చైర్మన్ అమీర్, రంజాన్ పండుగ సందర్భంగా మంగపేట వృద్ధాశ్రమంలో పాయసం పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రంజాన్ పండుగ ఉద్దేశించి అమీర్ మాట్లాడుతూ, ప్రేమ కరుణ, సేవ, రంజాన్ పండగకు ప్రతీకగా నిలుస్తాయి, అల్లాకు అతి ప్రీతిపాత్రమైన సేవా కార్యక్రమాన్ని రంజాన్ పర్వదినాన చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అమీర్ అన్నారు, ఈ కార్యక్రమంలో కస్తూరిబా వృద్ధాశ్రయం వ్యవస్థాపకులు కొమరగిరి సామ్రాజ్యం మాట్లాడుతు ఎంతో మంది సహాయం చేస్తున్నారు రంజాన్ పండుగకు వృద్ధులకు పాయసం పండ్లు అందించిన నేస్తం సేవా ట్రస్ట్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు ఇలాంచి మంచి మనసున్న మీకు అల్లా ఎప్పుడు తోడుంటారు అని చెప్పారు ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ లకు తెలంగాణలో పియం జూగా 924, పథకం 2025.అక్టోబర్ 2న ప్రారంభించిన్న ప్రధాన మోదీ

## పోలేబోయిన ఆదినారాయణ ఆదివాసి సేన మండల అధ్యక్షులు

**మంగపేట మార్చి 21: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఆదివాసీ సేన మంగపేట మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ విలేకర్లతో మాట్లాడుతు గిరిజన ఆవాసాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు గిరిజన కుటుంబాల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభినయ యువజన (పీఎంజుగా) కార్యక్రమం. తెలంగాణలో అత్యంత వెనుకబడిన 924 గిరిజన ఆవాసాల్లో ఈ యొక్క పథకం అమలకు ప్రభుత్వం సిద్ధమైంది (పీఎంజుగా) అమలకు కేంద్రం గిరిజన మంత్రిత్వ శాఖ రాష్ట్రాల గిరిజన సంక్షేమ అధికారుల ఆదివాసులకు ఈ యొక్క పథకం మౌలిక సదుపాయాలకు.( పీఎం జూగా) గిరిజనలకు పక్క గృహాలు. విద్యుత్ సౌకర్యం. తాగునీటి సరఫరా.అయస్మన్ భారత్ కార్డులు.అందించినది గ్రామాల్లో రహదారులు నిర్మాణం.మొబైల్ కనెక్టివిటీ ఇంటర్నెట్.ఆరోగ్య పోషకార విద్య.మౌలిక సదుపాయాలు పెద్దపీట వేయునున్నది గిరిజనలో నైపుణ్య శిక్షణ అందరికీ విద్యపై చర్యలు చేపట్టనుంది. గ్రామంలో ఎన్నో కిలోమీటర్లు రోడ్ల అవసరము అంచనాలు పంచాయతీరాజ్ కేంద్రానికి ప్రతిపాదించాలి ఇలా అన్ని విభాగాలు తమ పరిధిలోని మౌలికాదు మౌలిక సదుపాయాల కొరత గుర్తించి ప్రతిపాదన సిద్ధం చేస్తే ఆ మేరకు కేంద్ర నిధులు మంజూరు చేస్తుంది.రాష్ట్రంలో పిఎం జనజాతి ఆదివాసి సమయంలో 81 గిరిజన ప్రాంతాలు అంగన్వాడి కేంద్రాల నిర్మాణం మహిళ శిశు సంక్షేమ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పీఎంజుగా వీటికి ఆమోదం లభించినట్లు సమాచారం గిరిజన పాఠశాల గురుకుల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులకు గిరిజన సంక్షేమ వర్గాలు వెల్లడించాయి. ఈ పథకం కింద చేపట్టిన పనులకు.ములుగు జిల్లాలో ఏడు మండలాల ఆదివాసి గ్రామలు ప్రజలు పైన తెలిపిన పథకాలకు వినియోగించుకోవాల్సిందిగా ఆదివాసి సేన ములుగు డివిజన్ అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచడం జరిగినది

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ఎస్సై టీవీఆర్ఎన్ సూరి









**మంగపేట మార్చి 20 : జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మంగపేట ఎస్సై టివిఆర్ఎన్ సూరి అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని రాజపేట గ్రామంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఇసాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఎస్సై సూరి ముఖ్యతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా వారితో కలిసి ప్రార్థన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలకు కురాన్ అతి పవిత్రమైందని అలాంటి కురాన్ ఆవశ్యకతమైన సందర్భమే రంజాన్ అని అన్నారు మతసామరస్యానికి నిదర్శనం రంజాన్ పండుగని, రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ స్నేహ భావం ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ముస్లింలందరూ ఐక్యంగా రంజాన్ పండుగను నిర్వహించుకోవడం జరిగింది అని సూచించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, అబ్దుల్ అక్బర్, కౌసర్, ఉమర్, హుస్సేన్, దావూద్, ఎస్డి బడా, మేరాజ్, బోలె, సర్వర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు

**హన్మకొండ, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పేదలకు సహాయం చేయడం, జకాత్ ఇవ్వడం వంటి సద్గుణాలను అలవరచుకోవడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ రంజాన్ పర్వదినం అందరికీ ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వర్ధన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

మైనార్టీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నాగరాజు పలువురు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపడం ఆనందంగా ఉందన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి చివరి రోజు పండుగను ఆనందంగా జరుపుకోవడం సాంప్రదాయంగా కొనసాగుతోందని తెలిపారు. ఈద్గా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి అవసరమైన వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మైనార్టీల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రంజాన్ కానుకగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన నూతన గృహాన్ని ప్రారంభించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యమని, రంజాన్ పర్వదినాన ఆ కుటుంబాన్ని కొత్త ఇంటిలోకి పంపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మరో షాక్

**మొయినాబాద్, జై భీమ్ న్యూస్**

పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ పార్టీ ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ ఫామ్‌హౌస్‌పై పోలీసులు జరిపిన మెరుపు దాడిలో డ్రగ్స్ కోణంతో పాటు భూ అక్రమాల వ్యవహారం కూడా బయటపడింది. డ్రగ్స్ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అక్కడ ఉన్న విలాసవంతమైన వాహనాలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఫామ్ హౌస్ ఉన్న అసైన్డ్ భూమి వివాదం తెరపైకి వచ్చింది. సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఫామ్‌హౌస్‌ను నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో 2006లో ఈ భూమి రిజిస్ట్రేషన్ అయినట్టు రికార్డుల్లో ఉంది. అయితే, భూభారతి రికార్డుల ప్రకారం ఇది 'జంగయ్య' అనే వ్యక్తి పేరు మీద ఉండటం గమనార్హం. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని విక్రయించడం లేదా రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం. ఈ నేపథ్యంలో... అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది? ఇందులో అధికారుల పాత్ర ఏంటి? అనే అంశాలపై సిట్, రెవెన్యూ విభాగం లోతుగా విచారిస్తున్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఐదు రోజుల్లోనే దంపతుల విషాదాంతం

**భార్య మృతి తట్టుకోలేక ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య**

**కరీంనగర్, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కరీంనగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇప్పటికే ఆయన భార్య దివ్య ఈ నెల 16న మృతి చెందగా, కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే చంద్రశేఖర్ కూడా ప్రాణాలు తీసుకోవడం కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసు శాఖను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. చంద్రశేఖర్--దివ్య దంపతులు అన్యోన్యంగా జీవనం సాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే ఆకస్మిక పరిణామాలతో ఆ కుటుంబం ఒక్కసారిగా చీకట్లోకి నెట్టబడింది. తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలిపోవడం స్థానికంగా కలచివేసింది. దివ్య గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. ఆ నొప్పిని భరించలేక ఆమె విషపూరితమైన గన్నేరు గింజలు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై ఆమెను కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయింది. దివ్య మృతితో చంద్రశేఖర్ తీవ్రంగా కుంగిపోయినట్లు తెలిసింది. అంత్యక్రియల సమయంలో కొందరు గ్రామస్థులు, బంధువులు చంద్రశేఖర్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తూ, దివ్య మరణానికి ఆయనే కారణమని ఆరోపిస్తూ దాడికి కూడా ప్రయత్నించినట్లు సమాచారం. ఆ సమయంలో దివ్య తల్లిదండ్రులే అల్లుడిని కాపాడినట్లు తెలిసింది. అయినప్పటికీ భార్యను కోల్పోయిన బాధతో పాటు సమాజం నుంచి ఎదురైన విమర్శలు, అపవాదులు చంద్రశేఖర్‌ను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేశాయి.



భార్య మృతికి ఐదో రోజు కార్యక్రమం నిమిత్తం చంద్రశేఖర్ ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని తన అత్తగారింటికి వెళ్లాడు. అక్కడ భార్య జ్ఞాపకాలు మరింతగా వెంటాడడంతో పాటు బంధువుల మధ్య తలెత్తిన పరిస్థితులు ఆయనను మరింత కలవరపరిచినట్లు తెలుస్తోంది. ఇంట్లో అందరూ ఉండగానే, ఒక గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్న చంద్రశేఖర్, ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చాలాసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా, చంద్రశేఖర్ అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో పోలీసు శాఖలో తీవ్ర విషాదం నెలకొంది. ఒకే కుటుంబంలో ఐదు రోజుల వ్యవధిలో జరిగిన ఈ వరుస మరణాలు స్థానికంగా కలకలం రేపాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద సంఘటన సమాజంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది. కుటుంబ, సామాజిక ఒత్తిడులు వ్యక్తులపై ఎంతటి ప్రభావం చూపుతాయో ఈ ఘటన స్పష్టంగా చూపించింది.

## ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన విషాద ఘటనలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అండగా నిలిచారు. నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ రంగంపేటకు చెందిన జన్ను మల్లయ్య కొద్ది నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, డిఈ సాంబారెడ్డి, ఏడిఈ ఇంద్రసేన రెడ్డి, నాయకులు సదానందం, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని, రేవూరి





**హన్మకొండ, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ల నివాసాలకు వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలతో కలిసి పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, దానం వంటి విలువలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ మన సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమ, సహకారం పెంపొందించే గొప్ప సందర్భంగా అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ సహనంతో, సేవా భావంతో జీవించాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తుందని తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం మనుషుల మధ్య స్నేహభావం, పరస్పర విశ్వాసాన్ని బలపరిచే సందర్భంగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దత మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై స్థానిక బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు..?

**హుజూరాబాద్, జై భీమ్ న్యూస్**

హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయం మరోసారి హీటెక్కింది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరును వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇప్పుడు పార్టీని వీడేందుకు సిద్ధమైంది. నిన్న రాత్రి జమ్మికుంటలో సుమారు వంద మందికి పైగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు అత్యవసరంగా రహస్య సమావేశం నిర్వహించడం నియోజకవర్గంలో సంచలనంగా మారింది. ఈ సమావేశానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కౌశిక్ రెడ్డి పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న వారిని విస్మరిస్తున్నారంటూ నేతలు ఈ భేటీలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత అజెండాను అమలు చేస్తూ పార్టీ ప్రతిష్ఠను మంటగలుపుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం సాధ్యం కాదని వారు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ అసమ్మతి సెగ ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల వైపు దారితీస్తోంది. సమావేశమైన నేతల్లో మెజారిటీ సభ్యులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే జిల్లా మంత్రి, కాంగ్రెస్ ముఖ్య నేతలతో వీరు సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, హుజూరాబాద్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు పెద్ద ఊరటనిస్తున్నాయి. త్వరలోనే భారీ సంఖ్యలో కౌశిక్ రెడ్డి వ్యతిరేక వర్గం హస్తం గూటికి చేరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## విద్య రంగానికి అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**

**మంద నరేష్ ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు**



**(కెయూ జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026,2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ బడ్జెట్లో విద్యారంగానికి 8.22% నిధులను మాత్రమే కేటాయించింది అని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు శనివారం రోజున ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కెయూ మొదటి గేట్ వద్ద నగరంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు చాలా ఉన్నాయి అన్నారు ఈ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు దీనితో పోలిస్తే చాలా సమస్యలు విద్య రంగంలో ఉన్నాయన్నారు గురుకులాల కు సొంత భవనాలు లేవు అలాగే ఎస్ ఎం ఛ్ హాస్టల్స్ కు సొంత భవనాలు లేవు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ యూనివర్సిటీల కు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు ఇన్ని సమస్యలను పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 2026, 27 సంవత్సరం కలిపి మొత్తం 26,674 కోట్లు కేటాయించింది ఇంత తక్కువ బడ్జెట్ తో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేక పోతుందన్నారు రాష్ట్రంలో విద్య రంగ సమస్యలు పరిష్కారం కావాలంటే విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు మేధావులు విద్యార్థులు గత రెండు సంవత్సరల నుండి చెబుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచింపజేసి విద్య రంగాన్ని చిన్నచూపు చూడకుండా 30% నిధులు కేటాయించి రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు నడవాలి అన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా మంద నరేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ కెయూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప భరత్ ఏబిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి పృధ్వీరాజ్ ఏబిఎస్ఎఫ్ కెయూ కమిటీ సభ్యులు తాండ్ర రాజేష్ చెప్యాల కళ్యాణ్ కిరణ్ అభి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్

**జగిత్యాల, జై భీమ్ న్యూస్**

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో నేడు ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత శనివారం నిర్వహించిన 'అంజన్న ఆశీర్వాద యాత్ర' ముగింపు సమయానికి ఆలయం మూసివేయడంతో, అప్పట్లో ఆయన ముఖద్వారం వద్దే మొక్కు తీర్చుకున్నారు. ఆ వెలితిని పూడ్చుకుంటూ నేడు మళ్ళీ ఆలయానికి విచ్చేశారు. అర్చకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గర్భాలయంలో పూజల అనంతరం బండి సంజయ్‌ను శాలువాతో సన్మానించి ఆశీర్వచనాలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, బీజేపీ నేతలు ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

## వర్ధన్నపేటలో నిషేధిత పొగాకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో గుట్కా-సిగరెట్లు అమ్మితే కఠిన చర్యలు.**
**ప్రజల సహకారంతోనే గుట్కా పొగాకు నిషేధం సాధ్యం.**
**ఎస్ఐ సాయిబాబు హెచ్చరిక**

**వర్ధన్నపేట మార్చి 21(జైభీమ్/న్యూస్)**




వర్ధన్నపేట మండలంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల పరిసర ప్రాంతాల్లోని కిరాణా షాపులు, పాన్ డబ్బాలలో గుట్కా, అంబర్, సిగరెట్లు వంటి ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎన్. సాయిబాబు హెచ్చరిక జారీ చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించి నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న దుకాణదారులపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకించి పాఠశాలలు, కాలేజీల సమీపంలో ఇటువంటి విక్రయాలు పూర్తిగా నిషేధమని, ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే సహించబోమని స్పష్టం చేశారు. యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. అదేవిధంగా, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎక్కడైనా నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఈ అక్రమాలను పూర్తిగా అరికట్టగలమని ఎస్ఐ సాయిబాబు వెల్లడించారు.

## భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**కాకతీయ యూనివర్సిటీ లో పోస్టర్ ఆవిష్కరించిన పిడిఎస్యు నాయకులు**

**(కేయూ జై భీమ్ న్యూస్)**



ఈరోజు పిడిఎస్యు పీడ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి మార్చి 23 నుంచి 30 వరకు జరిగే వర్ధంతి సభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్రి మహేష్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు బ్రిటిష్ వలస పాలన పై తిరుగుబాటు జెండా ఎత్తి విప్లవాగ్ని రగిలించి భారత దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోషలిజం, సమ సమాజ స్థాపన కొరకు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా ఈ దేశం కొరకు అర్పించారన్నారు. 1915 మొదటి లాహోర్ కుట్ర కేసులో కర్తార్ సింగ్ శరభతోపాటు 8మంది గదర్ వీరులను ఉరి తీశారుని తెలిపారు. ఈ ఘటన భగత్ సింగ్ను ఎంతగానో విప్లవ భావాల పట్ల ఆకర్షితులను చేసింది. గద్దర్ పార్టీ అనుశీలన సమితి లాంటి సంస్థ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నాయి. 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాగ్ లో జరిగిన మరణ హోమం చూసి చలించి పోయిన భగత్ సింగ్ చిన్న వయసులోనే బ్రిటీష్ వలస పాలకుల పైన ద్వేషాన్ని పెంచుకొని వారి చేతిలో బందీ అయిన భారతదేశాన్ని విముక్తి చేయాలని నిశ్చయించుకున్నా డని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మోహన్, మహేష్, యూనివర్సిటీ నాయకులు రాజేష్, రాంబాబు, బాలరాజు రచన, మౌనిక, హరిక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన వేడుకల్లో ఐక్యత సందేశం

### ఈద్గాల్లో ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, 21 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెల్లవారుజామున నుంచే ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ఈద్గాలకు తరలివచ్చి ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. పరస్పరం ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బీ నగర్, మట్టేవాడ (పోతన నగర్), ఖిలా వరంగల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈద్గాల్లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ప్రజలను కలుసుకుని వారి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత, దాతృత్వం, ఆధ్యాత్మికతను పెంపొందించే పవిత్ర పర్వదినమని పేర్కొన్నారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. నగరంలోని ప్రతి వర్గం ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో జీవించడం వరంగల్ ప్రత్యేకత అని అన్నారు. పండుగలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. అలాగే నగర అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజల సహకారం ఎంతో అవసరమని, శాంతి, సౌహార్ద వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. మొత్తం మీద వరంగల్ నగరంలో రంజాన్ పర్వదినం ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో సాగింది.







# భద్రకాళీ ఆలయ అభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

### నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ





**హన్మకొండ, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

అభివృద్ధి కార్యక్రమాల విజయానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, అభివృద్ధి వల్ల నష్టపోయే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హనుమకొండలోని కూడా కార్యాలయంలో భద్రకాళీ ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మాడ వీధుల నిర్మాణం కారణంగా ఇళ్లను కోల్పోతున్న భూ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సమక్షంలో ఎమ్మెల్యే డ్రా విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భద్రకాళీ ఆలయ అభివృద్ధి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన అంశమని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిధులు కేటాయించి పనులను ప్రారంభించామని తెలిపారు. మాడ వీధుల నిర్మాణం కోసం కొన్ని కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోవాల్సి వచ్చిన నేపథ్యంలో వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. సుమారు 17 కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ స్థలాలను అప్పగించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజల సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు ముందుకు వస్తే ప్రభుత్వం కూడా వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 17 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఇళ్లను కోల్పోయిన వారికి గృహాల కేటాయింపుతో పాటు ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఎటువంటి రాజకీయ దురుద్దేశ్యాలు లేకుండా ప్రజలకు న్యాయం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా కొనసాగిస్తూ ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్






**హన్మకొండ, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ, హనుమకొండ జిల్లా యంత్రాంగం, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కాకతీయ జూలాజికల్ పార్క్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల ప్రాధాన్యత, జీవ వైవిధ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముందు జిల్లా అటవీ శాఖాధికారి బి. లావణ్య ఆధ్వర్యంలో సుబేదారి ఫారెస్ట్ కాంప్లెక్స్ నుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై నినాదాలతో సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో చైతన్యం రేకెత్తించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రకృతి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. అడవులు మనకు ఆక్సిజన్, వర్షపాతం, జీవ వైవిధ్యం వంటి అమూల్యమైన వనరులను అందిస్తున్నాయని పేర్కొన్నారు. వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అడవులను కాపాడాలంటే కేవలం అటవీ ప్రాంతాలకే పరిమితం కావాల్సిన అవసరం లేదని, ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా కూడా పర్యావరణానికి మేలు చేయవచ్చని సూచించారు. పక్షులు, చిన్న జంతువుల సంరక్షణ కోసం ఇళ్ల వద్ద మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచాలని సూచిస్తూ, ఇది ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, పర్యావరణ అవగాహన పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ పోటీలు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడమే కాకుండా బాధ్యతను పెంచుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి. మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు, చెలుపూరి శ్యామ్ సుందర్, పిట్టల రవి బాబు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక, జిల్లా అటవీ శాఖ సిబ్బంది, జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సురిదాస్, శివ కుమార్, బీట్ ఆఫీసర్లు శారద, శ్వేత, సురేష్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఒక్కరూ ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలనే సందేశం సమాజానికి చేరింది.

# నమ్మకాన్ని వంచించి లక్షలు దోచిన మహిళ అరెస్ట్ - మడికొండలో ఘటన

**మడికొండ, 21 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**




మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మకాన్ని వంచించి లక్షల రూపాయలు మోసం చేసిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల ప్రకారం, కడిపికొండ రాజీవ్ గృహ కల్పా కాలనీలో నివసిస్తున్న బాధితుడితో నిందితురాలు పరిచయం పెంచుకుని, అత్యవసర అవసరాలు ఉన్నాయని చెప్పి మొదట చిన్న మొత్తాలు తీసుకుంది. అనంతరం అదే నమ్మకాన్ని ఉపయోగించుకుని దశలవారీగా భారీ మొత్తాలు తీసుకుంటూ మొత్తం లక్షల రూపాయలను మోసం చేసినట్లు తెలిసింది. బాధితుడు డబ్బులు తిరిగి ఇవ్వమని కోరగా నిందితురాలు తప్పించుకోవడానికి ప్రయత్నించింది. దీంతో బాధితుడు మడికొండ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలపై విచారణ చేపట్టి, మార్చి 18న నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు నిందితురాలి వద్ద నుంచి సుమారు రూ.1.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును భారత న్యాయ సంహిత (బిఎన్‌ఎస్) సెక్షన్లు 80, 103(1), 238తో పాటు డీపీ చట్టం కింద నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసుల హెచ్చరిక. అపరిచితులపై నమ్మకం ఉంచి డబ్బులు ఇవ్వడం ప్రమాదకరం అని, ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మా భూమిలో టిడిపి పార్టీ జెండా పెట్టడం అన్యాయం

### నాకు న్యాయం చేయాలని బాధితురాలు సౌందర్య వేడుకోలు



**మంగపేట, మార్చి 21: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం మా భూమిలో టిడిపి పార్టీ జెండా పెట్టి మా భూమిని ఆక్రమించుకొన్న వారిపై చర్యలు తీసుకోవాలి అని సాదుల సౌందర్య ఒక ప్రకటనలో తెలిపారు. మా భర్త సాదుల ప్రసాద్ 1992లో ఎక్కటి శేషా రెడ్డి దగ్గర గంపొని గూడెం మెయిన్ రోడ్డుకు అనుకోని సర్వే నెంబర్ 143లో మూడు గుంటల స్థలం కొనుగోలు చేశారు.నా భర్త మరణానంతరం అభూమిని టిడిపి చెందిన కొంతమంది నాయకులు ఆక్రమించుకొని నన్ను బెదిర్తున్నారు గతంలో మండల తహసీల్దార్ కు పిర్యాదు చేశాను కానీ నన్ను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.నేను మంగపేట లో లేని సమయం చూసి మంగపేట మండలానికి చెందిన కొంతమంది టిడిపి నాయకులు మా ఇంటి స్థలంలో టిడిపి గద్దె నిర్మాణం చేసి జెండా పెట్టారు. కావున ఈ విషయం లో మండలంలోని నాయకులు, అధికారులు, మండల ప్రజలు నాకు న్యాయం చేయాలని సౌందర్య వేడుకొన్నారు.

# బీఆర్ఎస్ కీలక కార్యకర్తల సమావేశం

### పార్టీ బలోపేతానికి ఆరూరి రమేష్ పిలుపు





**హన్మకొండ, మార్చి 21, 2026 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండలోని హంటర్ రోడ్ క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 1వ, 2వ డివిజన్ల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, 2వ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పాల్గొన్నారు. సభలో అధ్యక్షులుగా శ్రీధర్ వ్యవహరించగా, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ విజయ్, వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పలివెలుపుల, అశోక్, కుమార్, లావుడియా రాజు నాయక్, వెంకటేష్, మోహన్ నాయక్, బిక్షపతి, ప్రశాంత్, శివ, రవి, వెంకన్నతో పాటు మహిళలు, యువ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గంలోని అన్ని 13 డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలంటే కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి డివిజన్‌లో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని గ్రామ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లకు సూచించారు. ప్రజలతో ఎప్పటికప్పుడు సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

జై భీమ్ POWER OF PEOPLE

# దీన్ దయాళ్ దార్శనికతే మోదీ సుపరిపాలనకు మార్గదర్శకం

డా. పగడాల కాళీ ప్రసాద్ రావు

**హన్మకొండ, 21 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా దామర, ఆత్మకూర్ మండలాల ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమం ఆరేపల్లి వజ్రా గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం భారతీయ జనతా పార్టీకి ప్రాథమిక సైద్ధాంతిక పునాదిగా నిలిచిందని తెలిపారు. హిందుత్వ, సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమగ్రత, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం వంటి విలువలపై పార్టీ నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. 1965లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం మనిషిని కేవలం ఆర్థిక జీవిగా కాకుండా, శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల సమగ్ర రూపంగా పరిగణిస్తుందని వివరించారు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా "అంత్యోదయ" లక్ష్యంతో ఈ భావజాలం రూపొందించబడిందని చెప్పారు. ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ సిద్ధాంతాలపై పట్టు పెంపొందించుకుని, నిస్వార్థ సేవా భావంతో ప్రజలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దీన్ దయాళ్ బోధనలను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, దైనందిన జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలు కూడా దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన దార్శనికత ఆధారంగానే కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. 1953లో రాజస్థాన్‌లో ప్రారంభమైన క్రమశిక్షణాయుత శిక్షణా సంప్రదాయం నేడు భారతీయ జనతా పార్టీకి అతిపెద్ద సంస్థాగత బలంగా మారిందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలు పార్టీ కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు, సిద్ధాంతాలపై అవగాహన, సేవా తత్వాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం

**ములుగు జిల్లా, మార్చి 21, 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి -- గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ నెల 23వ తేదీ సోమవారం జరగనున్న ఈ కార్యక్రమం, సాధారణంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి భిన్నంగా, గిరిజన ప్రాంత ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని గిరిజనులు మరియు గిరిజనేతరులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలు, వినతిపత్రాలను నేరుగా అధికారుల ముందుంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.

## ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**హనుమకొండ/పరకాల, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వకంగా 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలిపారు. పరకాల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం సమాజంతో ఆప్యాయంగా కలిసిమెలిసి పండుగ సందడి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ మానవాళికి శాంతి, ప్రేమ, సహనం, త్యాగ భావనలను తెలియజేసే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, ఆత్మశుద్ధికి దోహదం చేస్తాయని చెప్పారు. పేదలకు చేయు జకాత్ (దానధర్మాలు) ద్వారా సమాజంలో సమానత్వం మరియు సహకార భావం పెరుగుతుందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలను చేరుకుంటున్నాయని, మత సామరస్యాన్ని మరింత బలపరుస్తున్నాయని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత పెరుగుతుందని అన్నారు. అంతేకాక, సమాజంలో శాంతి, సౌభాగ్యాలు, అభివృద్ధి కొనసాగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాట్సాప్ మాయాజాలం..

**మాజీ డీజీపీ మనవరాలికి రూ.1.20 కోట్ల సైబర్ షాక్**



**హైద్రాబాద్, 21 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ నగరంలో మరో సంచలన సైబర్ మోసం ఘటన వెలుగులోకి వచ్చింది. మాజీ డీజీపీ మనవరాలు, మహిళా వ్యాపారవేత్త దివ్యారెడ్డిని లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు తెలివిగా రూ.1.20 కోట్ల మేర మోసం చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే, ఈ నెల 13వ తేదీన దివ్యారెడ్డి పేరుతో ఉన్న వాట్సాప్ ఖాతా నుంచి ఆమె అకౌంటెంట్‌కు అత్యవసరంగా రూ. 1.20 కోట్లు పంపాలని సందేశం వచ్చింది. యజమాని నుంచి వచ్చిన ఆదేశంగా భావించిన అకౌంటెంట్, ఎలాంటి అనుమానం లేకుండా సూచించిన బ్యాంకు ఖాతాకు డబ్బును బదిలీ చేశాడు. అయితే, ఈ నెల 17న అదే వాట్సాప్ ఖాతా నుంచి మళ్లీ డబ్బు పంపాలని సందేశం రావడంతో అకౌంటెంట్‌కు అనుమానం కలిగింది. వెంటనే దివ్యారెడ్డిని నేరుగా సంప్రదించగా, తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. దీంతో తాము మోసపోయినట్టు గ్రహించారు. బాధితులు వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఇటీవలి కాలంలో వాట్సాప్ హ్యాకింగ్, ఫేక్ మెసేజ్‌లు, ఇంపర్సనేషన్ ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు దోచుకునే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, ఆర్థిక లావాదేవీల విషయంలో తప్పనిసరిగా ప్రత్యక్షంగా ధృవీకరించుకోవాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.

## ఆదివాసీ లకు తెలంగాణలో పియం జూగా 924, పథకం 2025.అక్టోబర్ 2న ప్రారంభించిన్న ప్రధాన మోదీ


### పోలేబోయిన ఆదినారాయణ ఆదివాసి సేన మండల అధ్యక్షులు

**మంగపేట మార్చి 21: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఆదివాసీ సేన మంగపేట మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ విలేకర్లతో మాట్లాడుతు గిరిజన ఆవాసాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు గిరిజన కుటుంబాల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభినయ యువజన (పీఎంజుగా) కార్యక్రమం. తెలంగాణలో అత్యంత వెనుకబడిన 924 గిరిజన ఆవాసాల్లో ఈ యొక్క పథకం అమలకు ప్రభుత్వం సిద్ధమైంది (పీఎంజుగా) అమలకు కేంద్రం గిరిజన మంత్రిత్వ శాఖ రాష్ట్రాల గిరిజన సంక్షేమ అధికారుల ఆదివాసులకు ఈ యొక్క పథకం మౌలిక సదుపాయాలకు.( పీఎం జూగా) గిరిజనలకు పక్క గృహాలు. విద్యుత్ సౌకర్యం. తాగునీటి సరఫరా.అయస్మన్ భారత్ కార్డులు.అందించినది గ్రామాల్లో రహదారులు నిర్మాణం.మొబైల్ కనెక్టివిటీ ఇంటర్నెట్.ఆరోగ్య పోషకార విద్య.మౌలిక సదుపాయాలు పెద్దపీట వేయనున్నది గిరిజనలో నైపుణ్య శిక్షణ అందరికీ విద్యపై చర్యలు చేపట్టనుంది. గ్రామంలో ఎన్నో కిలోమీటర్లు రోడ్ల అవసరము అంచనాలు పంచాయతీరాజ్ కేంద్రానికి ప్రతిపాదించాలి ఇలా అన్ని విభాగాలు తమ పరిధిలోని మౌలికాదు మౌలిక సదుపాయాల కొరత గుర్తించి ప్రతిపాదన సిద్ధం చేస్తే ఆ మేరకు కేంద్ర నిధులు మంజూరు చేస్తుంది.రాష్ట్రంలో పిఎం జనజాతి ఆదివాసి సమయంలో 81 గిరిజన ప్రాంతాలు అంగన్వాడి కేంద్రాల నిర్మాణం మహిళ శిశు సంక్షేమ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పీఎంజుగా వీటికి ఆమోదం లభించినట్లు సమాచారం గిరిజన పాఠశాల గురుకుల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులకు గిరిజన సంక్షేమ వర్గాలు వెల్లడించాయి. ఈ పథకం కింద చేపట్టిన పనులకు.ములుగు జిల్లాలో ఏడు మండలాల ఆదివాసి గ్రామలు ప్రజలు పైన తెలిపిన పథకాలకు వినియోగించుకోవాల్సిందిగా ఆదివాసి సేన ములుగు డివిజన్ అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచడం జరిగినది.

## హేమాచల లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి



**మంగపేట మార్చి 21: జై భీమ్ న్యూస్**

మల్లూరు గ్రామం మంగపేట మండలం . ములుగు జిల్లాలో ఈరోజు శనివారం నాడు ములుగు జిల్లా ప్రిన్స్ పల్ డిస్టిక్ జడ్జి గౌరవనీయులు సూర్య చంద్ర కళ బంధువులతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు .ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్ స్వాగతం పలికారు తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందచేసారు ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారిఆర్ మహేష్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ

**సిద్దిపేట, జై భీమ్ న్యూస్**



సిద్దిపేట అభివృద్ధికి నిధులు రద్దు చేశారని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేపు సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో ఆయన పలు ప్రశ్నలతో బహిరంగ లేఖ రాశారు. సిద్దిపేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం తాము చేస్తే శిలాఫలకం మీది ఎందుకని ప్రశ్నించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రావడానికికంటే ముందు జిల్లాకు రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ. 1,070 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత సిద్దిపేటకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట నియోజకవర్గం లేదన్నట్లుగా ఇన్నాళ్లు వ్యవహరించారని విమర్శించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం పేరిట సిద్దిపేటలో అడుగుపెడుతున్న ముఖ్యమంత్రికి తాను పలు ప్రశ్నలు సంధించదలుచుకున్నానని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ పామాయిల్ ఫ్యాక్టరీ అని పేర్కొన్నారు. కానీ అదే కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వాళ్లు కూలేశ్వరంగా అభివర్ణించారని మండిపడ్డారు. ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన కృషి ఫలితమే అన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటు, పామాయిల్ తోటల సాగులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. 2021 జూన్ 5న తొలి పామాయిల్ మొక్కను నాటింది తానేనని వెల్లడించారు. 2022 జనవరి 12వ తేదీన 62 ఎకరాల భూమి కేటాయించి, మార్చి 4న భూమికి ఫెన్సింగ్ పనులు మరియు స్టోరేజ్ వాటర్ రిజర్వాయర్‌ను ప్రారంభించామని తెలిపారు 2023 ఏప్రిల్ 4న ఫ్యాక్టరీకి పునాదిరాయి వేసి పనులు ప్రారంభించామని అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత్ర కొండంత అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం పాత్ర గోరంత కూడా లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 1,070 కోట్ల నిధులను అర్ధాంతరంగా రద్దు చేశారని ఆరోపించారు. నిధులను రద్దు చేయడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అధికారిక పర్యటన చేస్తున్నందున, ఆ నిధులన్నీ తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 వేల మందికి పైగా రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రూ. 170 కోట్ల మేర రైతు భరోసా నిధులు రాలేదని, వాటిని రేపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరై, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రద్దయి ఆగిపోయిన పనుల జాబితాను ఆయన పేర్కొన్నారు. రంగనాయకసాగర్ టూరిజం, కోమటిచెరువు శిల్పారామం, సిద్దిపేట నియోజకవర్గ ఔటర్ రింగు రోడ్డు, తోర్నాలలో బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల, మిట్టపల్లిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భవనం, సిద్దిపేటలో క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ హబ్, టు టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం, త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం, సిద్దిపేట-ఇల్లంతకుంట ఫోర్‌లేన్ రోడ్డు, -- సిద్దిపేట-కిష్టాపూర్ రహదారి, సిద్దిపేటలో మల్టీపర్పస్ ఆడిటోరియం, సిద్దిపేట బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ ఆగిపోయాయని అన్నారు.

## నిర్ణయంలో ఎలాంటి మార్పులేదు

**దేవుడు శాసిస్తే మానవుడు అనుసరిస్తాడు: జీవన్ రెడ్డి వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేనన్న తన నిర్ణయంలో ఎలాంటి మార్పులేదని జగిత్యాల నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి అన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం తదితరులు ఈరోజు జీవన్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. పార్టీ మారతానని ఆయన ప్రకటించిన నేపథ్యంలో మంత్రులు ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. జీవన్ రెడ్డితో మంత్రులు గంటకు పైగా సమావేశమయ్యారు. అనంతరం జీవన్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తాను అనుకున్న తేదీలోనే భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం ప్రకటిస్తానని స్పష్టం చేశారు. దేవుడు శాసిస్తే మానవుడు అనుసరిస్తాడని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, కొత్తగా వచ్చిన వారిని అందలమెక్కిస్తున్నారని, అందుకే తాను పార్టీ వీడుతున్నానని జీవన్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. కాగా, జీవన్ రెడ్డి అధిష్ఠానాన్ని కలవడానికి అనాసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.



మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

# పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్ధానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



# సౌదీపై ఇరాన్ క్షిపణి దాడుల్లో తెలంగాణ వ్యక్తి దుర్మరణం

**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ జ్వాలలు ఓ తెలుగు వ్యక్తిని బలిగొన్నాయి. సౌదీ అరేబియాపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల కారణంగా తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన రవిగోపాల్ అనే వ్యక్తి మృతి చెందినట్టు భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు మరణించిన భారతీయుల సంఖ్య ఆరుకు చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మార్చి 18వ తేదీ రాత్రి సౌదీ రాజధాని రియాద్‌లోని కీలక లక్ష్యాలపై ఇరాన్ నాలుగు క్షిపణులను ప్రయోగించింది. అయితే సౌదీ గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని గాలిలోనే కూల్చివేశాయి. దురదృష్టవశాత్తూ, కూల్చివేసిన క్షిపణి శకలాలు రియాద్‌లోని ఒక ఆయిల్ రిఫైనరీ సమీపంలో పడ్డాయి. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న రవిగోపాల్‌పై ఈ శకలాలు పడటంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రవిగోపాల్ మృతి సమాచారంతో ఆయన కుటుంబం ఇప్పుడు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. "18వ తేదీ రాత్రి 9.30 గంటలకు రవితో 20 నిమిషాల పాటు మాట్లాడాం. ఆ తర్వాత కాల్ కట్ అయ్యింది, అప్పటి నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది" అని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. రవికి భార్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. ఇంటికి ఆయనొక్కడే ఆధారం. ఇంటికి రవి ఒక్కడే ఆధారం. ఆయనకు భార్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. రవి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి చేర్చాలని, అనాథలైన తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక పరిహారం అందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. మరోవైపు, విదేశాంగ శాఖ అధికారి అసీమ్ మహాజన్ మాట్లాడుతూ... మృతుడి కుటుంబంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి మృతదేహాన్ని అప్పగిస్తామని తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉన్న భారతీయులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పెళ్లిపీటలెక్కిన బిగ్ బాస్ ఫేమ్ పునర్నవి



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

'ఉయ్యాల జంపాల' సినిమాతో పరిచయమై, బిగ్ బాస్ తెలుగు సీజన్ 3తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న నటి పునర్నవి భూపాలం ఓ ఇంటివారయ్యారు. తన ప్రియుడు హేమంత్ వర్మను ఆమె మార్చి 20న వివాహం చేసుకున్నారు. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఈ వివాహ వేడుక జరిగింది. ప్రస్తుతం వీరి పెళ్లికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు, నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పునర్నవి భూపాలం 'ఉయ్యాల జంపాల' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసి, తన సహజమైన నటనతో తొలి సినిమాలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు', 'పిట్టగోడ' వంటి పలు చిత్రాల్లో నటించినా, ఆమెకు ఆశించిన స్థాయిలో స్టార్‌డమ్ రాలేదు. అయితే, నాగార్జున హోస్ట్‌గా వ్యవహరించిన బిగ్ బాస్ తెలుగు సీజన్ 3లో కంటెస్టెంట్‌గా పాల్గొనడం ఆమె కెరీర్‌ను కీలక మలుపు తిప్పింది. ఈ షో ద్వారా పునర్నవి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. బిగ్ బాస్ తర్వాత వచ్చిన సినిమా అవకాశాలను పక్కనపెట్టి, ఉన్నత విద్యపై దృష్టి సారించారు పునర్నవి. లండన్‌లో సైకాలజీలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లారు. చదువు పూర్తయ్యాక ఇటీవలే తిరిగి వచ్చిన ఆమె, తన వ్యక్తిగత జీవితంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ అయిన హేమంత్ వర్మతో తన ప్రేమ విషయాన్ని గతేడాది అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19న ఇరు కుటుంబాల సమక్షంలో వీరి నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా మార్చి 20న ఎలాంటి హడావుడి లేకుండా హేమంత్ వర్మతో ఏడడుగులు నడిచారు. ఈ ప్రైవేట్ వేడుకకు సంబంధించిన ఫోటోలు బయటకు రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పునర్నవి వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న తరుణంలో, భవిష్యత్తులో ఆమె తిరిగి సినిమాల్లోకి వస్తారా లేదా అన్న విషయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు సైతం ఈ నూతన దంపతులకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు.

# తెలంగాణలో మాంసాహారం జోరు

### పదేళ్లలో 5 రెట్లు పెరిగిన మాంసం వినియోగం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ గడ్డపై మాంసాహార ప్రియుల జోరు ఏ స్థాయిలో ఉందో తాజా ఆర్థిక సర్వే కళ్లకు కట్టింది. గత పదేళ్లలో రాష్ట్రంలో మాంసం వినియోగం ఊహించని రీతిలో 5 రెట్లు పెరగడం గమనార్హం. కేవలం తిండిలోనే కాదు, పశు సంపద ఉత్పత్తిలోనూ తెలంగాణ దేశవ్యాప్తంగా తన జెండాను పాతేస్తోంది. తెలంగాణ సోషియో ఎకనామిక్ అవుట్‌లుక్ - 2026 సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. 2013-14లో కేవలం 2.30 లక్షల టన్నులుగా ఉన్న మాంసం వినియోగం... 2024-25 నాటికి ఏకంగా 11.01 లక్షల టన్నులకు చేరుకుంది. గొర్రెల పెంపకంలో కూడా తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచి రికార్డు సృష్టించింది. పౌల్ట్రీ రంగంలో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. కేవలం మాంసమే కాదు, అనుబంధ రంగాల్లో కూడా తెలంగాణ వృద్ధి అద్భుతంగా ఉంది. పదేళ్ల క్రితం 1,006 కోట్లుగా ఉన్న గుడ్ల వినియోగం, ఇప్పుడు 1,935.26 కోట్లకు పెరిగింది. అంటే సగటున ప్రతి ఒక్కరి ఆహారంలో గుడ్ల వాటా రెట్టింపు అయ్యింది.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem



# బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' వసూళ్ల సునామీ

### రికార్డులను తిరగరాస్తున్న రణ్‌వీర్

భారీ అంచనాలతో విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న 'ధురంధర్ 2: ది రివెంజ్' చిత్రం, తన జోరును రెండో రోజు కూడా కొనసాగించింది. మొదటి రోజుతో పోలిస్తే కలెక్షన్లలో స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, శుక్రవారం కూడా భారీ వసూళ్లను నమోదు చేసింది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం, రెండో రోజు దేశవ్యాప్తంగా రూ. 80.72 కోట్ల నెట్ వసూలు చేసింది. దీంతో కేవలం రెండు రోజుల్లోనే సినిమా మొత్తం నెట్ వసూళ్లు రూ. 226.27 కోట్లకు చేరాయి. విడుదలైన రెండో రోజైన శుక్రవారం, దేశవ్యాప్తంగా 20,125 షోల ద్వారా ఈ మొత్తం వసూలైంది. ఇందులో హిందీ వెర్షన్ సింహభాగం వాటాను దక్కించుకుంది. హిందీలో రూ. 78.94 కోట్లు వసూలు కాగా, 64.3 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. తొలిరోజు రూ. 102.55 కోట్ల నెట్ వసూళ్లతో పోలిస్తే, రెండో రోజు సుమారు 21.3 శాతం తగ్గుదల కనిపించినప్పటికీ, సినిమా జోరు మాత్రం తగ్గలేదు. ఇప్పటివరకు ఈ చిత్రం దేశీయంగా రూ. 269.39 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. విడుదలైన రెండు రోజుల్లోనే 'ధురంధర్ 2' అనేక రికార్డులను బద్దలు కొట్టింది. శుక్రవారం నాటికే రూ. 150 కోట్లు, రూ. 200 కోట్ల మార్కులను దాటేసింది. ఈ క్రమంలో 'సికందర్', 'ది రాజా సాబ్' చిత్రాల లైఫ్‌టైమ్ కలెక్షన్లను అధిగమించింది. అంతేగాక 'ఫైటర్' చిత్రం సాధించిన రూ. 212 కోట్ల లైఫ్‌టైమ్ నెట్ వసూళ్లను కూడా దాటి, ప్రస్తుతం 'వార్' (రూ. 236 కోట్లు నెట్) రికార్డు దిశగా దూసుకెళ్తోంది. గతేడాది (2025) విడుదలై పెద్ద హిట్‌గా నిలిచిన 'ధురంధర్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ నెల 19న విడుదలైన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్ర పోషించగా, ఆర్. మాధవన్, రాకేశ్ బేడి, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో నటించారు. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం ఈ చిత్రం ఇవాళ సులభంగా రూ. 250 కోట్ల నెట్ వసూళ్ల మార్కును దాటుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# 'ధురంధర్ 2' తెలుగు ప్రేక్షకులకు గుడ్ న్యూస్.. రిలీజ్‌కు లైన్ క్లియర్



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2: ది రివెంజ్' తెలుగు వెర్షన్ విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి. సాంకేతిక సమస్యల కారణంగా వాయిదా పడిన ఈ సినిమా ప్రదర్శనలు ఇవాళ మధ్యాహ్నం నుంచి థియేటర్లలో ప్రారంభం కానున్నాయి. దీంతో అభిమానుల నిరీక్షణకు తెరపడింది. వాస్తవానికి ఈ సినిమా హిందీ వెర్షన్‌తో పాటే ఈ నెల 19న తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో విడుదల కావాల్సి ఉంది. అయితే, కంటెంట్ డెలివరీలో జాప్యం, ఇతర సాంకేతిక కారణాల వల్ల చివరి నిమిషంలో డబ్బింగ్ వెర్షన్ల షోలు రద్దయ్యాయి. దీంతో టికెట్లు బుక్ చేసుకున్న అభిమానులు తీవ్ర నిరాశకు గురికాగా, థియేటర్ యాజమాన్యాలు వారికి డబ్బులు వాపసు ఇవ్వాల్సి వచ్చింది. తాజాగా ఈ సమస్యలను అధిగమించి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) నుంచి అనుమతులు పొందారు. ఈ నెల 19వ తేదీనే తెలుగు, తమిళ, మలయాళ వెర్షన్లకు సెన్సార్ క్లియరెన్స్ లభించింది. అయితే, కన్నడ వెర్షన్ సర్టిఫికేషన్ ఇంకా పూర్తి కాలేదని తెలుస్తోంది. సెన్సార్ వివరాల ప్రకారం ఈ డబ్బింగ్ చిత్రాల నిడివి 3 గంటల 51 నిమిషాలుగా ఉంది. హిందీ వెర్షన్ (3 గంటలు 49 నిమిషాలు) కంటే ఇది కొద్దిగా ఎక్కువ. ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేశారు. ప్రస్తుతం బుక్ మై షో వంటి ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కేరళలోనూ టికెట్ బుకింగ్స్ తిరిగి ప్రారంభమయ్యాయి.




# 4 గంటల సినిమా అయినా సీటుకు అతుక్కుపోతారు

### 'ధురంధర్ 2'పై రాజమౌళి ప్రశంసలు

తాజాగా విడుదలైన 'ధురంధర్ 2: ది రివెంజ్' చిత్రంపై ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా అద్భుతంగా ఉందని చెబుతూ, నటుడు ఆర్. మాధవన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "దేశ ప్రజల నిస్సహాయతను, ఆవేదనను మీరు అద్భుతంగా పండించారు. మీ విజయాన్ని మా విజయంగా భావించాం" అని మాధవన్‌ను ట్యాగ్ చేస్తూ రాజమౌళి పేర్కొన్నారు. మొదటి భాగాన్ని ఎంతగానో ఇష్టపడ్డానని, కానీ రెండో భాగం దానిని మించి స్కేల్, సోల్ పరంగా అద్భుతంగా ఉందని కొనియాడారు. "రచన, నటీనటుల ఎంపిక, సాంకేతికత, సంగీతం, దర్శకత్వం.. ఇలా అన్నీ దోషరహితంగా ఉన్నాయి. కానీ, సినిమాను నిలబెట్టింది దానిలోని భావోద్వేగాలే" అని జక్కన్న వివరించారు. దర్శకుడు ఆదిత్య ధర్‌ను అభినందిస్తూ, "4 గంటల నిడివితో సినిమా తీయడం, విడుదల చేయడం చాలా ధైర్యం కావాలి. చివరి ఫ్రేమ్ వరకు ప్రేక్షకులు సీట్లకు అతుక్కుపోతారు" అని అన్నారు. నటుడు రణ్‌వీర్ సింగ్ నటనను కూడా మెచ్చుకున్నారు. "ఓ సన్నివేశంలో రణ్‌వీర్ నటన యాక్టింగ్‌లో ఒక మాస్టర్‌క్లాస్. సినిమా ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు మంత్రముగ్ధుల్ని చేశారు" అని జక్కన్న ప్రశంసించారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్' ఫ్రాంచైజీ దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో వచ్చిన మొదటి భాగం ఘన విజయం సాధించింది. ఈ నెల 19న విడుదలైన 'ధురంధర్ 2' ఇప్పుడు థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సంజయ్ దత్, రాకేశ్ బేడీ, అర్జున్ రాంపాల్, సారా అర్జున్‌తో పాటు మాధవన్ కీలక పాత్ర పోషించారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM